# చిచ్చు

శిష్ట్లా చంద్రశేఖర్

## ఎపిసోడ్ - 1

గుడి, మసీదు పక్క పక్కనే ఉంటాయి. గుడి మండపంలో బికారి పడుకుని ఉంటాడు. పావని వచ్చి బికారిని లేపుతాడు. విశ్వనాధశాస్త్రి వస్తే తిడతాడని దాక్కోమని చెబుతాడు. శాస్త్రి వచ్చి చూసి ఆడతాడు. శాస్త్రి బికారి వేదాంతం గురించి వాదించుకుంటారు. బికారి వెళ్ళినతరువాత గఫూర్ వస్తాడు. శాస్త్రి, గఫూర్ ఇద్దరూ ఆలయం, మసీదుల మరమ్మత్తుల గూర్చి రాబోయే పండగ గూర్చి మాట్లాడుకుంటారు. ఇంతలో కన్నయ్య వస్తాడు. కన్నయ్య కొడుకు మతం మార్చుకుంటానంటున్నాడని తెలిపి శాస్త్రి, గఫూర్ ఇద్దరూ బాధపడతారు. వాడికి నచ్చచెప్పాలని బయలుదేరుతారు. పావని అభిషేకం చేస్తుండగా జ్యోతి వస్తుంది. రఫీక్ కూడా వస్తాడు. కన్నయ్య కొడుకు గూర్చి తెలిపి తమను గూర్చి తాము మాట్లాడుకుంటారు. వాళ్ళు ఒకరి చేయి ఒకరు పట్టుకుని ఉండగా శాస్త్రి వస్తాడు. శాస్త్రికి రఫీకి వాగ్వివాదం జరుగుతుంది. అవసరమైతే తాను హిందూ మతంలోకి మారతానని అంటాడు రఫీక్. గఫూర్ వచ్చి రఫీని తిడతాడు. కన్నయ్య వచ్చి తన కొడుకు, ప్రేమించిన అమ్మాయి ఆత్మహత్య చేసుకున్నారని చెబుతాడు. విశ్వనాధ శాస్త్రి, గఫూర్ పిల్లల అభీష్టానికి అనుగుణంగా నడవాలని నిర్ణయించుకుంటారు. గఫూర్ వెళ్ళిపోతాడు. రాజకీయం వచ్చి శాస్త్రిని మతద్రోహం చేస్తున్నావని రెచ్చగొడతాడు. గఫూర్ తన కొడుక్కు హిందువుల పిల్లను పెళ్ళి చేస్తున్నాడు. మల్లిగాడు ముస్లిం అమ్మాయిని పెళ్ళి చేసుకుంటాననేసరికి అతని చావుకు కారణమయ్యాడు. నీ లాంటివాడి కూతురును చేసుకోవడం ద్వారా మొత్తం హిందువులనే ప్రలోభ పెట్టవచ్చని ఆతని ఆలోచన అని రెచ్చగొడతాడు. విశ్వనాధశాస్త్రి మహమ్మదీయుల అంతు చూస్తానని అంటాడు.

## ఎపిసోడ్ - 2

గఫూర్ వస్తాడు. శాస్త్రి అతను కుట్ర పన్నారని దూషిస్తాడు. గఫూర్ తన మతంలో తనకూ పరువు పోతుందని అంటాడు. ఇద్దరూ వాదులాడుకుంటారు. శాస్త్రి వెళ్ళిపోతాడు. రాజకీయం గఫూర్ దగ్గరికి వచ్చి శాస్త్రి ఇష్టం లేనట్లు చెప్పిరఫీ, గఫూర్‌లమధ్య తగువు పెట్టి రఫీ మతం మారేలా చేసి ముస్లింలను ఆకర్షించడానికి ప్రయత్నం చేస్తున్నాడని రెచ్చగొడతాడు. గఫూర్ ఆవేశంగా వెళ్ళిపోతాడు. పావని వచ్చి రాజకీయాన్ని ఎవరు నువ్వు అని అడుగుతాడు. అన్ని అక్రమాలకు, అధర్మపుటాలోచనలకు ఆలవాలమైన రాజకీయాన్నని అంటాడు రాజకీయం. తాను ఊరుకోనంటాడు. పావని, ఏమీ చేయలేడని అతన్ని భయభ్రాంతుణ్ణి చేసి వెళ్ళిపోతాడు రాజకీయం.

## దృశ్యం - 2

యజ్ఞానికి ఏర్పాట్లు చేస్తుంటారు శాస్త్రీ, పావని. గఫూర్ వస్తే ఆదారివెంట వెళ్ళడానికి వీల్లేదని అంటాడు శాస్త్రి. తమ వాళ్ళందరూ కొద్దిసేపట్లో వస్తారనీ వాళ్ళను ఆపలేననీ అంటాడు గఫూర్.

## దృశ్యం - 3

ఊళ్లో మతకల్లోలాలు జరుగుతున్నాయని పావని బికారి బాధపడుతుంటారు. రాజకీయం వచ్చి అదంతా చేసింది తానేనని అయితే అంతా శాస్త్రి, గఫూర్‌లను అనుకుంటున్నారని అంటాడు. మసీదులో పందిని, ఆలయంలో గోవును చంపి పడేసి గొడవలు ఇంకా పెంచుతాడు.

## దృశ్యం - 4

ముస్లింలు పెద్ద ఎత్తున దాడిచేయబోతున్నారనీ మన పౌరుషం చూపాలనీ కన్నయ్యను రెచ్చగొడతాడు శాస్త్రి. గఫూర్ వచ్చి కన్నయ్యను దారి వదలమని అంటాడు. ఇద్దరూ గొడవపడబోతుండగా బికారి వచ్చి వాళ్ళను ఆపడానికి ప్రయత్నిస్తాడు. జ్యోతి, రఫీ, పావని వచ్చి ఆపడానికి ప్రయత్నిస్తారు. ఆ గొడవలో బికారి తల పగులుతుంది. రాజకీయం వచ్చి వీళ్ళ నలుగురిని చంపడానికి ప్రయత్నిస్తాడు. చివరికి నలుగురూ కలిసి రాజకీయాన్ని అంతమొందిస్తారు.